క్లుప్తంగా

సబ్సిడీపై వరి విత్తనాల పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో

దహెగాం: మండలంలోని రైతులకు యాసంగిలో సాగు చేయడానికి జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద రైతులకు 100 శాతం సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేసినట్లు ఏవో రామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాగును ప్రోత్సహించడానికి ఉచితంగా వరి విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. యాసంగి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురువారం రైతులకు వివరించారు. రైతులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పెంచికల్‌పేట్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్‌ను సంఘం మండల అధ్యక్షుడు గుండు యాదగిరి ఎస్సై కొమురయ్యతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దూగుంట రాజన్న, బీజేపీ మండల అధ్యక్షుడు జునుగరి మధుకర్, బడే సాబ్, గంగాభవాని, సంతోష్, ప్రియాంక, అయేషా, తిరుమల, నాగరాణి, ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం సిర్పూర్(టి) మండల పీఆర్టీయూ టీఎస్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంఈవో వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయుడు సదాశివుడు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జెడ్పీ సీఈవో



కోవ లక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ

ఆసిఫాబాద్: నూతన సంవత్సరం పురస్కరించుకొని జెడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సూపరింటెండెంట్ తోటాజి, కార్యాలయ సిబ్బంది మహేశ్, సతీశ్ ఉన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

తిర్యాణి: గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలతో పాటు సమగ్రశిక్షలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తా వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. హక్కుల సాధన కోసం గత నాలుగు వారాలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ఉద్యోగులు, సీఆర్టీలు సమ్మెలో ఉండటం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో నిర్వహించే వార్షిక పరీక్షలపై సమ్మె ప్రభావం ఎంతగానో ఉంటుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఆర్టీలు, సమగ్ర ఉద్యోగులు తిరిగి విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు వెడ్మ భగవంత్‌రావు, డివిజన్ అధ్యక్షుడు గెడం సుభాశ్, నాయకులు గెడం సోనెరావు, కోట్నాక గణపతి తదితరులు ఉన్నారు.

6 నుంచి ధాన్యం కొనుగోళ్లు నిలిపివేత

కౌటాల: రైతులు వరి ధాన్యాన్ని ఈ నెల 5వ తేదీ వరకు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని గురుడుపేట సహకార సంఘం సీఈవో రాజేశ్ గురువారం తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో కౌటాల, కుంబారి, వీరవెల్లి, చింతలమానెపల్లి మండలంలోని రవీంద్రనగర్, చింతలమానెపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ నెల 6 నుంచి నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

19న వధూవరుల పరిచయ వేదిక

ఆసిఫాబాద్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని చిలుకూరి గార్డెన్స్‌లో ఈ నెల 19న నిర్వహించే ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదికను విజయవంతం చేయాలని మేశావ్‌కమిటీ ప్రతినిధి విఠల్‌రావు ఉప్‌లంచ్‌వార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అవకాశాన్ని ఆర్యవైశ్య వధూవరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కల వారు ఈ నెల 5వ తేదీలోగా తమ బయోడేటా వివరాలు వాట్సప్ నంబర్లు 92937 50507, 98495 45659, 440885178కు పంపించాలని తెలిపారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవో నేతలు



కలెక్టర్‌కు పూల మొక్క అందజేస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్



శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లాలోని తహసీల్దార్లు

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

ఆసిఫాబాద్: నూతన సంవత్సరం పురస్కరించుకొని గురువారం జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ దండె విఠల్, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా రవాణాశాఖ అధికారి రాంచందర్, ఆర్డీవో లోకేశ్వర్ రావు, డీపీఆర్‌వో సంపత్‌కుమార్, డీఎల్‌పీవో ఒమర్ హుస్సేన్, జిల్లాలోని తహసీల్దార్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, జర్నలిస్టులు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు డీపీఆర్‌వోతో కలిసి కలెక్టర్ డైరీలు అందజేశారు. కాగా జిల్లా టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో జిల్లా వసతిగృహ సంక్షేమ అధికారులు కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ దండె విఠల్, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాదరావులు ఎస్పీ డీవీ శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ దండె విఠల్, విశ్వ ప్రసాదరావు, ఆత్రం సక్కు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా రవాణాశాఖ అధికారి రాంచందర్, అధికారులు



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి



ఎస్పీ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షుడు

భీమయ్య దేవుని ఉత్సవాలకు ఆహ్వానం



ఆహ్వాన పత్రం అందజేస్తున్న నిర్వాహకులు

ఆసిఫాబాద్అర్బన్: తిర్యాణి మండలం దంతన్‌పల్లి గ్రామ సమీపంలో ఈ నెల 9, 10, 11వ తేదీల్లో నిర్వహించే భీమయ్య దేవుని ఉత్సవాలకు రావాలని గురువారం జిల్లా కేంద్రంలో మాజీ ఎంపీపీ, బీజేపీ నాయకులు అరిగెల మల్లికార్జున్‌కు నిర్వాహకులు ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, వెంకన్న, పెంటన్న, నిర్వాహకులు పాల్గొన్నారు.

భీమదేవర జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

సిర్పూర్(టి): మండలంలోని కేశవపట్నం, భూపాలపట్నం గ్రామాల్లో గురువారం ఆదివాసీ కోలావార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీమదేవర జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో భీమదేవర జెండాలు ఆవిష్కరించి మన్నెవార్ల ఆత్మగౌరవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ కోలావార్ సంక్షేమ సంఘం నాయకులు గంట గోపాల్, గడ్డం గంగన్న, బోట్లకుంట శ్రీనివాస్, రాసపల్లి గంగాధర్, కొడిప భీమయ్య, కొడిప సద్వాలేష్, లింగయ్య, కొమురయ్య, పోషమల్లు, భూమయ్య, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘కళాకారుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావిస్తా’

కాగజ్‌నగర్‌రూరల్: కళాకారుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే హరీశ్‌బాబు అన్నారు. న్యూ ఇయర్ సందర్భంగా బుధవారం రాత్రి ఎస్పీఎం క్రీడామైదానంలో తెలంగాణ సాంస్కృతికశాఖ, మోక్షిత డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆనంద్‌మేళా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారులు కీలకపాత్ర పోషించారని, కళాకారులకు దక్కాల్సిన గౌరవం, భృతి దక్కేవరకు అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్నారు. ఆనంద్‌మేళా సందర్భంగా పలువురు కళాకారులు చేసిన నృత్యాలు అలరించాయి. అనంతరం కళాకారులకు నంది పురస్కారాలు అందజేశారు. ఎస్పీఎం అడిషనల్ జీఎం గిరీశ్ బాబు, వైద్యులు విద్యాసాగర్, ప్రోగ్రాం నిర్వాహకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత

ఆసిఫాబాద్అర్బన్: ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన కానిస్టేబుల్ మడావి ఆనంద్ కుటుంబ సభ్యులకు గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ డీవీ శ్రీనివాసరావు రూ. 1,21,000 విలువ చేసే పోలీసు కోఆపరేటివ్ సొసైటీ చెక్కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనంద్ కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన, ఇతర బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆర్ఐ పెద్దయ్య, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు విజయశంకర్‌రెడ్డి, సిబ్బంది జాఫర్, కిరణ్, ఆనంద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్: పర్శనంబాల గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రస్తుతం రౌటసంకెపల్లి పంచాయతీలో ఏడు గ్రామాలు ఉన్నాయని తెలిపారు. పర్శనంబాల గ్రామంలో 270 కుటుంబాలు, 655 మంది ఓటర్లు ఉన్నారన్నారు. తమ గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు వినోద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

కొనసాగుతున్న హమాలీ కార్మికుల దీక్ష



శిబిరంలో నాయకులు, కార్మికులు

ఆసిఫాబాద్అర్బన్: సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాం పాయింట్ వద్ద హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పౌర సరఫరా సంస్థలో పని చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు పెంచిన రేట్లను వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. నాయకులు కృష్ణమాచారి, సుధాకర్, శ్రీనివాస్, ప్రకాశ్, మోహన్, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

రిటైర్డ్ సీఆర్‌పీఎఫ్ ఎస్సైకి సత్కారం

కాగజ్‌నగర్‌రూరల్: ఢిల్లీలో 37 సంవత్సరాలుగా సీఆర్‌పీఎఫ్ బెటాలియన్‌లో ఎస్సైగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఆర్ఎన్ సర్కార్‌ను ఎమ్మెల్యే హరీశ్‌బాబు గురువారం శాలువాతో సత్కరించారు. చింతలమానెపల్లి మండలం రవీంద్రనగర్ 1 గ్రామానికి చెందిన ఆర్ఎన్ సర్కార్ పదవీ విరమణ పొంది రైలులో కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌కు రాగా స్వాగతం పలికి సన్మానించారు. శివ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల అప్పగింత

కాగజ్‌నగర్‌రూరల్: ఈజ్‌గాం పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మూడు సెల్‌ఫోన్‌లను బాధితులకు గురువారం ఈజ్‌గాం ఎస్సై మహేందర్ అప్పగించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మొబైల్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ కావడానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు నయీం, శంకర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్: గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పీటీజీ గురుకుల ప్రిన్సిపాల్ భద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశం కోసం ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఆన్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 2వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందన్నారు.

కొనసాగుతున్న సమ్మె



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఆసిఫాబాద్‌రూరల్: తమ న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాలని కోరుతూ సమగ్రశిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారం 24వ రోజుకు చేరింది. సీఎం ఫొటో ఉన్న టీషర్టులు ధరించి కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ చౌక్, వివేకనంద చౌక్, కుమురం భీం చౌక్ మీదుగా మహార్యాలీ నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు శృతి, మోహన్, తుకారం, సంతోష్, నాగేశ్, పవన్, సందీప్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

ఆసిఫాబాద్అర్బన్: జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి జర్నలిస్టులకు అందజేశారు. మాజీ ఎంపీపీ బాలేశ్వర్‌గౌడ్, నాయకులు మల్లేశ్, చరణ్, అబ్దుల్లా, అసద్, విశాల్, సలాం జర్నలిస్టులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని వాసవీ మందిరంలో బుధవారం రాత్రి హరిహర పుత్ర అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. అర్చకులు ముదిగొండ రాజశేఖర శర్మ ఆధ్వర్యంలో పట్టణంలోని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల, ఆసిఫాబాద్‌కు చెందిన కళాకారుల భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

‘ప్రతీ విద్యార్థిపై దృష్టి సారించాలి’

కౌటాల: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదవడం, రాయడం, మాట్లాడడంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నీతి కథలు బోధించాలని సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

వాంకిడి: వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు తిరుపతి, శంకర్‌లు సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు సీట్‌బెల్టు, హెల్మెట్, తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.



అవగాహన కల్పిస్తున్న ఆర్టీఏ అధికారులు

భక్తిశ్రద్ధలతో దేవతలకు పూజలు

కెరమెరి: కొలాం ఆదిమ గిరిజనులు తమ కుల, ఇష్ట దైవం ఓంపురి వంగెపురి భీమయ్యక్, రాజుల్ దేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మండలంలోని చిన్న పాట్నాపూర్ గ్రామంలో గురువారం పూజలు ప్రారంభమయ్యాయి. దేవతలకు మహాపూజ నిర్వహించారు. ఆలయంలో ఉన్న భీమయ్యక్, రాజుల్ దేవతలతో పాటు బయట ఉన్న పితృదేవతలకు మొక్కుకున్నారు. అగ్ని దేవతలకు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయా నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కెరమెరి, వాంకిడి, జైనూర్, లింగాపూర్, కాగజ్‌నగర్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలిరాగా.. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాకు చెందిన ఆదివాసీలు వచ్చి పూజలు నిర్వహించారు. దేవారి, కటోడా, గ్రామ పెద్దలు ఆత్రం ధర్మూ, సోనేరావు, భీము, మహాదు, మధుకర్, రాజు తదితరులు ఉన్నారు.

నిప్పులపై నడక..!

మండలంలోని చిన్న పాట్నాపూర్ గ్రామంలో గురువారం ఓంరాజ్ వంగెపురి భీమయ్యక్ స్వామి పూజలు ప్రారంభమయ్యాయి. పూజా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సాయంకాలం గ్రామంలో అగ్ని గుండం ఏర్పాటు చేసి దానిపై నడవనున్నారు. ఈ ఆచారం గడిచిన 50 ఏళ్ల నుంచి కొనసాగుతుందని పురోహితులు చెబుతున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని కటోడాలు తెలిపారు.



పూజలు చేస్తున్న మహిళలు

ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

రెబ్బెన: ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ప్రభుత్వం చేపట్టిన సర్వేను మండలంలో త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్ సూచించారు. గురువారం రెబ్బెన మండలంలోని గోలేటి, రెబ్బెనలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సందర్శించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలతో పాటు ఇంటిని పరిశీలించారు. యాప్‌లో నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. ఇన్‌చార్జి మండల పంచాయతీ అధికారి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



గోలేటిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్

అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి

రెబ్బెన: మండలంలోని లేతన్‌గూడ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ రైల్వే బెల్లంపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గోపిని కోరారు. గురువారం బెల్లంపల్లిలోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలో నీరు నిల్వ ఉండటంతో ట్రాకుకు అవతలి వైపు ఉన్న గొల్లగూడ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో నంబాల మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్, నాయకులు రాజన్న పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సంతోష్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

వాంకిడి: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి నిధులు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడె లహుకుమార్ డిమండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ‘బీసీల సమర శంఖారావం’ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే నిధులు విడుదల చేయకపోతే విద్యార్థులతో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నెల 8న జరిగే సమర శంఖారావం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉమేష్, వినోద్, మహేశ్, మహేందర్, తిరుపతి, స్వాతి, స్వప్న, రోజ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు